'శాతవాహన'లో సిబ్బంది కొరత



- యూనివర్సిటీలో పేరుకుపోయిన సమస్యలు
- ప్రభుత్వం పట్టించుకోవాలంటున్న విద్యార్థులు

గణేశ్‌నగర్, జనవరి 5: శాతవాహన విశ్వవిద్యాలయంలో సిబ్బంది కొరత వేధిస్తోంది. విశ్వవిద్యాలయంలో 114 మంది బోధన సిబ్బంది అవసరం ఉండగా, 63 మందితోనే నెట్టుకొస్తున్నారు. వీరిలో 16 మంది మాత్రమే రెగ్యులర్ ఉద్యోగులు. మిగతా వారు కాంట్రాక్ట్, పార్ట్ టైం, గెస్ట్ ఫ్యాకల్టీ పద్ధతిలో కొనసాగుతున్నారు. 10 ప్రొఫెసర్ పోస్టులకు ఎనిమిది ఖాళీగా ఉన్నాయి. యూనివర్సిటీలో ఇద్దరు మాత్రమే రెగ్యులర్ ప్రొఫెసర్లు ఉన్నారు. 18 అసోసియేట్ ప్రొఫెసర్లకు, ఐదుగురు మాత్రమే పని చేస్తున్నారు. 40 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉండాల్సి ఉండగా తొమ్మిది మంది మాత్రమే పనిచేస్తున్నారు. 31 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

ఇన్ని ఖాళీలు ఉన్నా ఎలాంటి నోటిఫికేషన్లు ఇవ్వకుండా, నియామకాలు చేపట్టకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. 51 మంది బోధనేతర సిబ్బంది అవసరం ఉండగా, 12 మందితో మాత్రమే యూనివర్సిటీ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. విశ్వవిద్యాలయ స్థాయిలో ప్రతి డిపార్ట్‌మెంట్‌కు (1+2+4) ఒక ప్రొఫెసర్, ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసర్లు, నలుగురు అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉండాల్సి ఉంటుంది. ఏ ఒక్క డిపార్ట్‌మెంట్‌లోనూ పూర్తి స్థాయిలో సిబ్బంది లేరు.

రెగ్యులర్ కోర్సులూ.. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులుగా..

సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులుగా నడుస్తున్న ఫుడ్ సైన్స్, కంప్యూటర్ సైన్స్ విభాగాలను రెగ్యులర్ కోర్సులుగా మార్చాలన్న డిమాండ్ కొన్ని సంవత్సరాల నుంచి వినిపిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. రెగ్యులర్ కోర్సులుగా నడుస్తున్న తెలుగు, ఆంగ్లం, బోటనీ, మ్యాథమెటిక్స్ విభాగాలను యూజీసీ 12బి గుర్తింపు వచ్చిన తర్వాత ఈ విద్యా సంవత్సరం నుంచి సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులుగా మార్చారు. దీంతో పేద, మధ్య తరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఈ విభాగాల పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయకపోవడం వల్ల విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర, జాతీయ సంస్థల ద్వారా వచ్చే బడ్జెట్ సరిగా విడుదల వడం లేదు. దీనివల్ల విద్యార్థులకు పరిశోధన ఫెలోషిప్స్, ప్రాజెక్టులు రావడం లేదు.

అంతా అస్తవ్యస్తం

పరిపాలనకు సంబంధించిన విభాగంలో నాన్ టీచింగ్ పోస్టులు 75 శాతం ఖాళీగా ఉన్నాయి. దీని వల్ల వర్సిటీ పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైందనే విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. సిబ్బంది కొరత వల్ల బోధన రంగంతో పాటు పరిపాలన గాడితప్పుతుం దనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. యూని వర్సిటీ అభివృద్ధి, సమస్యల పరిష్కారాల కోసం పాలక మండలిని ఏర్పాటు చేసినా, మండలి సభ్యు లు ఏ విషయంపైనా పూర్తిస్థాయిలో దృష్టి పెట్టలేని దుస్థితి నెలకొంది.

సిబ్బందిని క్రమబద్ధీకరించాలి..

సిరిశెట్టి రాజేష్‌గౌడ్, బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు



శాతవాహన విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది ని క్రమబద్ధీకరించి మిగతా పోస్టులను పూర్తిస్థాయిలో భర్తీ చేస్తే విద్యార్థులకు సమస్యలు ఉండవు. గత ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తుందని ఎదురుచూసిన వారికి నిరాశే మిగిలింది. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా వారి సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ఎదురు చూసున్నాం.

యూనివర్సిటీలో సమస్యలు పేరుకుపోయాయి

చిక్కుల కిరణ్, విద్యార్థి సంఘ నాయకులు



విద్యార్థులతో కళకళలాడాల్సిన శాతవాహన విశ్వవిద్యాలయం సిబ్బంది లేక సమస్యలతో సతమతమవుతోంది. సిబ్బంది లేక అస్తవ్యస్తంగా తయారైంది. కొత్త ప్రభుత్వం యూనివర్సిటీలో సమస్యలు పరిష్కరిస్తుందని ఆశిస్తున్నాం..

17లోగా ప్రజాపాలన దరఖాస్తుల ఎంట్రీ పూర్తి కావాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఈ నెల 17లోగా నమోదు పూర్తి చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, ఎంపీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రత్యేకాధికారులు ప్రజాపాలన దరఖాస్తులు ఆన్‌లైన్ నమోదుపై కలెక్టర్ దిశానిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభయ హస్తం దరఖాస్తులను రెండు షిఫ్టులుగా ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి జిల్లాలో అన్ని మండలాల వారీగా బృందాలను నియమించామని తెలిపారు. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రతి ఆపరేటర్ 750 దరఖాస్తుల చొప్పున డేటా ఎంట్రీ చేయాలని, దరఖాస్తుల ఎంట్రీలో తప్పులు దొర్లకుండా చూడాలని, ప్రజాపాలన కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రతి ఫారం ఆన్‌లైన్ ఎంట్రీ కావాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్, కరీంనగర్, హుజూరాబాద్ ఆర్డీవోలు మహేశ్వర్, రాజు, ప్రత్యేకాధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, మున్సిపల్ కమిషనర్లు, టీం లీడర్లు పాల్గొన్నారు.

సిబ్బందికి శిక్షణ

కలెక్టరేట్ ఆడిటోరియంలో అభయహస్తం దరఖాస్తుల డేటా ఎంట్రీపై డీటీఎం, డీపీఎం, మున్సిపాలిటీ జూనియర్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్వో పవన్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సీపీవో కొమురయ్య పాల్గొన్నారు.

డ్రాప్ అవుట్ విద్యార్థులు లేకుండా చూడాలి

పాఠశాలల్లో డ్రాప్ అవుట్ విద్యార్థులు లేకుండా చూడాలని కలెక్టర్ పమేలా సత్పతి విద్యాశాఖ అధికారులను సూచించారు. శుక్రవారం కలెక్టర్ చాంబర్‌లో డీఈవో, ఎంఈవో విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల మూడో శనివారం జరిగే ఉపాధ్యాయుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించాలన్నారు. ఆయా గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు అందరినీ సమావేశానికి ఆహ్వానించాలని, సమావేశంలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ప్రదర్శన చేయాలని అన్నారు. బుధవారం బోధన అనే కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో నిర్వహించాలని, పిల్లల నమోదు తక్కువగా ఉన్న పాఠశాలల నమోదు పెంచాలని, పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో డీఈవో సీహెచ్ జనార్దన్‌రావు పాల్గొన్నారు.

రేపు ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ముత్యాల ముగ్గుల పోటీ



వాణీనికేతన్ పాఠశాలలో ఏర్పాట్లు.. ఉదయం 10 గంటలకు ప్రారంభం

ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్, పార్టిసిపేషన్ బహుమతులు

కరీంనగర్ కల్చరల్, జనవరి 5: సంక్రాంతి పండుగ సందర్భంగా సంస్కృతీ సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా ఆదివారం కరీంనగర్ ముఖరంపురలోని వాణీనికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ వేదికగా ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించనుంది. ఆంధ్రజ్యోతి - ఏబీఎన్ నిర్వహిస్తున్న కెనరాబ్యాంక్ ముత్యాల ముగ్గుల పోటీలు, పవర్డ్ బై ఎయిమ్స్ విద్యా సంస్థలు, రియల్ పార్ట్‌నర్స్ స్వర్గసీమ సుకేతన ఆధ్వర్యంలో జరుగనున్నాయి. పోటీలకు మహిళలు, యువతులు, విద్యార్థినులకు ఆహ్వానం పలుకుతోంది.

ఈ పోటీల్లో ప్రథమ బహుమతి ఆరు వేలు, ద్వితీయ బహుమతి నాలుగు వేలు, తృతీయ బహుమతి మూడు వేల రూపాయలు అందజేస్తారు. 10 కన్సోలేషన్, పార్టిసిపేషన్ బహుమతులను అందజేస్తారు. పోటీల్లో చుక్కల ముగ్గులు మాత్రమే చేతితో వేయాలి. పరికరాలు వాడకూడదు. జల్లెడ మాత్రం వాడవచ్చు. ముగ్గుకు కావాల్సిన రంగులు, పువ్వులు ఇతరత్రా సామాగ్రి పోటీదారులే తెచ్చుకోవాలి. ముగ్గులో ఎన్ని చుక్కలు, ఎన్ని వరుసలో చెప్పగలగాలి. ముగ్గు వేయడానికి గరిష్ఠ సమయం రెండు గంటలు. గొబ్బెమ్మలు, బతుకమ్మ వంటివి తప్ప ఇతర వస్తువులు ఎక్కువగా అలంకరించరాదు. ముగ్గు అదనపు అందానికే వస్తువులను వాడాలి తప్ప ఇతర వస్తువువే ప్రధానంగా ఉండకూడదు. వివరాలకు, పేర్ల నమోదుకు 9985 411174, 9000488682, 9963999090 నంబర్లలో సంప్రదించవచ్చు.

రోడ్డుపైనే వారసంత

ఇబ్బందుల్లో ప్రజలు, వ్యాపారులు



చొప్పదండిలో రోడ్డుపై నిర్వహిస్తున్న వారసంత

చొప్పదండి, జనవరి 5: చొప్పదండి పట్టణంలో ఏళ్ల తరబడి కొనసాగుతున్న వారసంత నిర్లక్ష్యానికి చిరునామాగా నిలుస్తోంది. 50 ఏళ్లుగా ప్రతి శుక్రవారం చొప్ప దండిలో వారసంత జరుగుతుంది. వందలాది మంది ప్రజలు సంతకు వచ్చి సరుకులు కొనుగోలు చేస్తుంటారు. పట్టణంలో వెజ్, నాన్ వెజ్ మార్కెట్ల కోసం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాన్ని చేపట్టి ఏడాది గడిచినా అది అసంపూర్తిగానే ఉంది. దీంతో కూరగాయాలు, పండ్లు, ఇతర సరుకులను వ్యాపారులు రోడ్డుపైనే క్రయవిక్రయాలు కొనసాగిస్తున్నారు.

వారసంత కూడా మార్కెట్లోకి మార్చాలని మొదట భావిం చగా మార్కెట్ నిర్మాణం పూర్తికాకపోవడంతో రోడ్డుపైనే సంత కొనసాగుతోంది. మండలంతోపాటు పొరుగు మండలాల నుంచి ప్రజలు సంతకు వస్తుంటారు. తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్, పోలీస్ క్వార్టర్స్ పోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మున్సిపల్ కార్యాలయంతోపాటు అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఇదే దారిలో ఉన్నాయి.

రోడ్డుపైనే వారసంత కొన సాగుతుండడంతో అటు ప్రజలకు, వ్యాపారులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. దీనికితోడు చిన్న చిన్న దొంగతనాలు కూడా జరుగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని వారసంతకు ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించి అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది.

నగరపాలక సంస్థకు వాటర్ ప్లస్ హోదా



కరీంనగర్ టౌన్, జనవరి 5: కరీంనగర్ నగరపాలక సంస్థకు వాటర్ ప్లస్ హోదా దక్కడం గర్వకారణమని మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ మిషన్ సంస్థ ద్వారా నగరపాలక సంస్థకు వాటర్+ హోదాను ప్రకటించింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రధానంగా నగరపాలక సంస్థలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నెట్‌వర్క్ ద్వారా నగరంలోని మురుగు నీటిని ఎస్‌టీపీ (సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్) మురుగు నీటి శుద్ధీకరణ కేంద్రంలో శుద్ధి చేస్తున్నామన్నారు.

ఆ నీటిని నగరంలో వివిధ అభివృద్ధి పనులకు, నగరంలో నాటిన మొక్కలు, నర్సరీలకు వినియోగించడం, నగర ప్రజలకు స్మార్ట్ టాయిలెట్ నిర్మించి పరిశుభ్రంగా చూడడంతో కేంద్ర ప్రభుత్వం కరీంనగర్‌కు వాటర్ ప్లస్ హోదా కట్టబెట్టిం దని అన్నారు. నగరపాలక సంస్థ రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉండడం గర్వకారణమని తెలిపారు. నగర వాసుల పూర్తి సహకారంతోనే వాటర్ ప్లస్ హోదా దక్కిందని అన్నారు.

పత్తికి తగ్గిన మద్దతు ధర

ఆందోళనలో పత్తి రైతులు

జమ్మికుంట, జనవరి 5: కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కొనుగోలు కేంద్రాల్లో పత్తి మద్దతు ధర తగ్గింది. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడు పత్తికి మద్దతు ధర 7,020 రూపాయలు ప్రకటించింది. తాజాగా మద్దతు ధరను 100 రూపాయలు తగ్గించి 6,920 మాత్రమే చెల్లిస్తున్నారు. దీంతో పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ మద్దతు ధర 7,020 ఉన్న సమయంలోనే ప్రైవేట్ ట్రేడర్స్ 6,700 రూపాయలకు మించి చెల్లించలేదని, ఇక ప్రభుత్వమే ధర తగ్గిస్తే వ్యాపారులు ఎంత మేరా చెల్లిస్తారో అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నాణ్యమైన పత్తి రాకపోవడమే కారణమా..

జమ్మికుంట పట్టణ పరిధిలోని ఐదు జిన్నింగ్ మిల్లులో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. నాణ్యమైన పత్తి రాక పోవడం వల్లే మద్ధతు ధర వంద రూపాయలు తగ్గించారని మార్కెట్ అధికారులు తెలిపారు. అధిక వర్షాలు కురువడం వల్ల పత్తి పంటలు పూర్తిగా దెబ్బతిన్నది. పంట చేలలో నీళ్లు నిలిచి చెట్లు ఎదగక పోవడం, పిందె రాలడం, పత్తి ఏరే సమయంలో మళ్లీ వర్షాలు కురువడం లాంటి ప్రకృతి వైపరీత్యాలతో రైతులు తీవ్ర నష్టాన్ని చవి చూశారు. ఇలాంటి క్లిష్ట సమయాల్లో మూలిగె నక్కపై తాటి పండు పడ్డ చందంగా మారిందని రైతులు ఆవేదన చెందుతున్నారు.



జమ్మికుంట జిన్నింగ్ మిల్లులో పత్తి

తోటకు విద్యుత్ కంచె
- విద్యుదాఘాతంతో యువకుడికి తీవ్ర గాయాలు



గాయపడ్డ యువకుడు

చందుర్తి, జనవరి 5: అటవీ జంతువుల నుంచి కూరగాయల తోటను కాపాడుకునేందుకు తోట చుట్టూ కంచెను ఏర్పాటు చేయగా, విద్యుత్ కంచెను గమనించని పక్క చేను రైతు విద్యుదాఘాతానికి గురై తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చందుర్తి మండలం రామన్నపేట గ్రామానికి చెందిన నవీన్ రెడ్డి అనే యువకుడు గత నెల తన పక్క కూరగాయల తోటలోకి వెళ్లగా విద్యుదాఘాతానికి గురై స్పృహ తప్పి పడిపోయాడు. అక్కడే ఉన్న అతడి భార్య కూడా విద్యుదాఘాతం నుంచి తప్పించుకొని సమీపంలో ఉన్న రైతుకు సమాచారం ఇచ్చింది. ట్రాన్స్‌ఫార్మర్‌ను బంద్ చేసి గాయపడిన రైతును 108 అంబులెన్స్‌లో వేములవాడలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. కాగా గ్రామంలో కొందరు వేటగాళ్లు కూడా విద్యుత్ షాక్‌తో వన్యప్రాణులను వేటాడి విక్రయిస్తున్నట్లు గ్రామస్థులు పేర్కొంటు న్నారు. విద్యుత్ కంచెలు ఏర్పాటు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఉరివేసుకుని యువకుడి ఆత్మహత్య

కరీంనగర్ క్రైం, జనవరి 5: నగరంలోని కట్టరాంపూర్ ప్రాంతానికి చెందిన బండమీది రాజ్‌కుమార్ (38) అనే యువకుడు శుక్రవారం రాత్రి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజ్‌కుమార్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడు. ఇంట్లోనే రాత్రి 8 గంటల ప్రాంతంలో ఉరివేసుకోగా అతని భార్య గమనించి స్థానికుల సహాయంతో ఆసుపత్రికి తరలించేసరికి మృతి చెందాడు. ఆత్మహత్యకు కారణాలు ఇంకా తెలియరాలేదు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

హత్యాయత్నం కేసులో ఒకరి అరెస్టు

కరీంనగర్ క్రైం, జనవరి 5: కొత్తపల్లి మండల కేంద్రంలో గురువారం సాయంత్రం యువతి కావ్యశ్రీపై కత్తితో దాడి చేసి హత్యకు ప్రయత్నించిన కేసులో నిందితుడు బొద్దుల సాయిని అరెస్టు చేశామని కరీంనగర్ రూరల్ సీఐ ప్రదీప్‌కుమార్ తెలిపారు. మూడేళ్ల నుంచి ప్రేమిస్తున్నప్పటికీ తనను పెళ్లి చేసుకునేందుకు నిరాకరించడంతో ఆమెను హత్య చేసేందుకు వెళ్లి ఆమె గొంతుపై కత్తితో గాయపరిచానని నిందితుడు ఒప్పుకున్న ట్లు సీఐ తెలిపారు. కొత్తపల్లిలోని తన ఇంటి వద్దనే నిందితుడు సాయిని అరెస్టు చేసి, దాడికి ఉపయోగించిన కత్తిని సీజ్ చేశామని తెలిపారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ వివరించారు.

ఒకరి అరెస్టు

సిరిసిల్ల క్రైం, జనవరి 5: భార్యపై హత్యాయత్నం కేసులో భర్తను అరెస్ట్ చేసినట్లు టౌన్ సీఐ ఉపేందర్ తెలిపారు. సిద్దిపేట జిల్లా చిన్న కోడూరు మండలం విట్టల్‌నగర్‌కు చెందిన బోయిన శ్రీకాంత్‌తో సిరిసిల్ల పట్టణం పెద్దూరుకు చెందిన సౌజన్యను అన్ని లాంఛ నాలు ఇచ్చి వివాహం చేశారు. ఆ తర్వాత సౌజన్యకు వేధింపులు పెరిగాయి. అదనంగా రూ.5 లక్షలు కట్నం తేవాలని బెదిరించి కిరోసిన్ పోసి హత్యకు యత్నించాడు. బాధితురాలి ఫిర్యాదుతో భర్త శ్రీకాంత్‌ను అరెస్టు చేశామని సీఐ తెలిపారు.

దాడి ఘటనలో ముగ్గురిపై కేసు

సిరిసిల్ల క్రైం, జనవరి 5: సిరిసిల్ల పట్టణంలోని చంద్రంపేటలో రవి అనే వ్యక్తిపై దాడిచేశారు. ద్విచక్రవాహనంపై వెళ్తున్న రవిపై బైపాస్ మూలమలుపు వద్ద ముగ్గురు వ్యక్తులు పల్సర్ బైక్‌పై వచ్చి అకస్మాత్తుగా కర్రలతో దాడి చేశారు. అంతటితో ఆగకుండా కిందపడేసి కొట్టారు. ఈసంఘటనపై ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఉపేందర్ తెలిపారు.

ఆరు గ్యారెంటీలు పక్కాగా అమలు చేస్తాం

- హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం
- ఓటు వేసి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు
- ముఖ్య కార్యకర్తల సమావేశంలో పొన్నం ప్రభాకర్



మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సన్మానిస్తున్న నాయకులు

సైదాపూర్, జనవరి 5: ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తామని, ఇందులో ఎలాంటి అనుమానం లేదని రవాణ శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం సైదాపూర్ మండల కేంద్రంలో ఓ ఫంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దొంత సుధాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే గెలిచి, మంత్రిగా బాధ్యతలు స్వీకరించి మొదటి సారిగా మండలానికి వచ్చిన మంత్రిని కార్యకర్తలు సన్మానించారు. తహసీల్దార్ దూలం మంజుల, ఎంపీడీవో పద్మావతి, ఎంపీవో సురేందర్, ఏపీఎం కుమారస్వామి, వివిధ శాల అధికారులు మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు మంత్రులను, ఎమ్మెల్యేలను, అధికారులను కలువడానికి ఎలాంటి ఆంక్షలు లేవన్నారు. ఇది ప్రజా పాలన అని ప్రజలు ఎప్పుడైన తమను కలువవచ్చన్నారు. ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకవస్తే పరిష్కరిస్తానన్నారు. హుస్నాబాద్ నియోజక వర్గానికి దేవాదుల, శ్రీరాంసాగర్, మిడ్ మానేరు నీరు పూర్తి స్థాయిలో తీసుక వచ్చి నియోజక వర్గాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. పనులు నడులు కూడా ప్రారంభించామన్నారు. హుస్నాబాద్ కార్యాలయం ఎల్లవేళలా తెరచి ఉంటుందని, తాను లేక పోయినా అక్కడ ఉన్నవారు అర్జీలు తీసుకుంటారన్నారు. మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్య శ్రీ అమలు చేశాం. ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల తమకు ఆదాయం రావడం లేదని బీఆర్ఎస్ నాయకులు ఆటో డ్రైవర్లను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్‌కు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఇష్టం ఉందో, లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు ఆరున్నర కోట్ల జీరో టికెట్లు అమ్ముడు పోయాయని వివరించారు. రవాణాశాఖ మంత్రిగా చొరవతీసుకొని ఆర్థిక శాఖ మంత్రితో మాట్లాడి ఆర్టీసీకి నష్టం వాటిళ్లకుండా ఎప్పటికప్పుడు సంస్థంకు డబ్బులు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పెండింగులో ఉన్న విద్యుత్ బకాయిలు సైతం చెల్లించామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్, రాఘవులు, పల్లేని రవీందర్‌రావు, మ్యాకల రవీందర్, మిట్టపెళ్లి కిష్టయ్య, ఎంపీటీసీలు చాడ చైతన్య-కొండాల్‌రెడ్డి, సర్పంచ్ తడిసిన వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కామిని వీరేశం, కాంగ్రెస్ నాయకులు భిక్షపతి నాయక్, పంతంగి రవీందర్, అనగోని శ్రీనివాస్ గుడిసె భాష్కర్, గుడిసె ఎల్లయ్య, తాళ్లపెల్లి రవి, కంకణాల చంద్రారెడ్డి, గుంటి సమ్మయ్య సీపీఐ మండల కార్యదర్శి గొంగళ్ల సదానందం, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బత్తుల బాబు, మాజీ ఎంపీటీసీ ఒజ్జె కొమురయ్య, సీపీఐ నాయకులు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

దళితులను మోసం చేసిన ఘనుడు కేసీఆర్



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

కోరుట్ల, జనవరి 5 : అధికారం కోసం దళితులకు మూడు ఎకరాలు, దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని నమ్మించి మోసం చేసిన ఘనుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవనంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావుతో కలిసి విలేకర్ల సమావేశంలో జీవన్‌రెడ్డి మాట్లాడారు. చీటింగ్‌కు పేటెంట్ రైట్ కేసీఆర్‌కు దక్కుతుందని, నంబర్ వన్ 420 కేసీఆర్‌అని దుయ్యబట్టారు. మైనార్టీల సంక్షేమాన్ని గాలికి వదిలేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీల ద్వార అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోంన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందజేస్తామని, బీడి కార్మికులందరికి పెన్షన్ అందుతుందని అ న్నారు. ముత్యంపేట చెక్కర కర్మాగారం త్వరలోనే తెరిపించేలా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సరైన నిర్ణయం తీసుకుంటారన్నారు. సాగునీటి రంగంలో ప్రగతి ఉమ్మడి రాష్ట్రంలోనే జరిగిందని బీఆర్ఎస్ ప్రభుత్వం సాగునీటి రం గంలో అభివృద్ధి చేసింది శూన్యమన్నారు. నిర్మల్ జిల్లాలోని సదర్ మట్ బ్యా రేజీ నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేస్తామన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో మాజీ మంత్రి రత్నాకర్‌రావు చేసిన అభివృద్ధే తప్ప విద్యాసాగర్ రావు చేసింది శూణ్యమన్నారు. కోరుట్ల ఎమ్మెల్యేగా ఉండి విద్యాసాగర్ రావు కేవలం పట్టణాలతో పాటు పలు గ్రామాలలో రోడ్లపై డివైడర్ల నిర్మాణం మాత్రమే చేసాడని ఎద్దేవా చేసారు. కాంగ్రెస్ ప్రభు త్వం ప్రజాపాలన గ్యారెంటీల అమలుకు కట్టుబడి ఉందని, కేవలం ప్రభు త్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు నాయకులు మచ్చ కవిత, కొంత రాజం, తిరుమల గంగాధర్, నేమూరి భూమయ్య, నహీం పాల్గొన్నారు.

దళితబంధు పథకాన్ని కొనసాగించాలి



ఆందోళన చేస్తున్న దళితబంధు లబ్ధిదారులు

పెద్దపల్లి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ హయాం చేపట్టిన దళిత బంధు పథకాన్ని కొనసాగిస్తూ తమకు మంజూరు చేసిన యూనిట్లను గ్రౌండింగ్ చేసేందుకు బడ్జెట్ విడుదల చేయాలని లబ్ధిదారులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంథని, కమాన్‌పూర్, రామగిరి, ముత్తారం మండలం చెందిన దళిత బంధు లబ్ధిదారులు శుక్రవారం కలెక్టర్ కార్యాలయానికి తరలివచ్చి ఆందోళన నిర్వహించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు గత ప్రభుత్వ హయాంలో దళితబంధు పథకం కింద తమను ఎంపిక చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ రావడం వల్ల కోడ్ అమల్లోకి వచ్చిందన్నారు. ఎన్నికలు పూర్తయి పాత ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. దళిత బంధు పథకాన్ని కొనసాగిస్తూ, ఇప్పటి వరకు తమకు మంజూరైన యూనిట్లను గ్రౌండింగ్ చేసేందుకు నిధులు విడుదల చేయాలని నూతన ప్ర భుత్వాన్ని కోరారు. తమ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కూడా తమ బాధను అర్థం చేసుకుని ప్రభు త్వంపై ఒత్తిడి తీసుక వచ్చి నిధులు మంజూరు చేయించాలని కోరారు.

జిల్లా ఆసుపత్రిని సందర్శించిన కేంద్ర బృందం

సుభాష్‌నగర్ జనవరి 5: జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని టీబీ ముక్త్ భారత్ కేంద్ర బృందం శుక్రవారం సందర్శించింది. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, ఓపీ వార్డులు, ఐపీ వార్డులు, ల్యాబులు, పేషంట్ వార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా బృందం ప్రతినిధి డాక్టర్ ప్రమోద్‌రెడ్డి వైద్యులు, సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పేషంట్లకు అందించాల్సిన సేవలను గురించి వారికి వివరించారు. అంతేకాకుండా వెంటిలేషన్ ఎలా ఉండాలి, పేషంట్లకు కనీస సౌకర్యాలు, విధిగా మాస్కులు ధరించడం వంటి సూచనలను చేశారు. అలాగే ఆసుపత్రిలో చేయాల్సిన మార్పులు చేర్పులపై సలహాలు సూచనలు అందించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

మంథని, జనవరి 5 : మంథని మున్సిపల్ పరిధిలోని కూచిరాజుపల్లిలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదలో ఇద్దరు గాయపడ్డారు. స్థానికుల కథనం ప్రకారం.. కొడారి శంకర్ అనే వ్యక్తి టీఎస్ 25 ఈ 2941 నంబరు గల కారులో వైటింక్లయిన్ కాలనీ నుంచి భూపాలపల్లి వైపు వెళుతుండగా కూలిరాజుపల్లి వద్ద టైరు పేలిపోయింది. దీంతో కారు అదుపుతప్పి అక్కడే ఉన్న గొర్రెల మందను, కాపరి చెల్కల తిరుపతి, మంథని నుంచి ద్విచక్రవాహనంపై వెళుతున్న పోయిల భూమరాజు అనే వ్యక్తిని ఢీకొట్టింది. గాయపడిన తిరుపతి, భూమరాజులను మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు పెద్దపల్లికి తరలించారు. ఎస్సై కిరణ్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పీపుల్స్‌పార్టీ ఆఫ్ ఇండియా
రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తిరుపతి



తిరుపతి

సుభాష్‌నగర్, జనవరి 5: పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా (డెమోక్రటిక్) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జిగా గంగారపు తిరుపతిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు పొతునూరి సత్యనారాయణ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. తన నియమకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

గ్రూప్స్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

గణేశ్‌నగర్, జనవరి 5: బీసీ స్టడీ సర్కిల్లో గ్రూప్స్ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ కరీంనగర్ జిల్లా డైరెక్టర్ డాక్టర్ ఎం రవికుమార్ తెలిపారు. ఉమ్మడి కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగులు ఈ నెల 8 నుంచి 20 వరకు ఆన్‌లైన్‌లో bcstudycircle.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. డిగ్రీ ఉత్తీర్ణులు కులం, ఆదాయం, ఆధార్ కార్డు, పాస్ ఫొటోలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బస్సును ఢీకొట్టిన కారు

హుజూరాబాద్‌రూరల్, జనవరి 4: మండలంలోని సింగాపూర్ గ్రామ శివారులోని ఎరుకులగూడెం క్రాస్‌రోడ్డు వద్ద శుక్రవారం ఆర్టీసీ బస్సును ఓ కారు అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. వరంగల్-1 డీపోకు చెందిన ఆర్టీసీ బస్సు వరంగల్ నుంచి నిజామాబాద్ వైపు వెళ్తున్న క్రమంలో సింగాపూర్ గ్రామ శివారులోని ఎరుకులగూడెం క్రాస్ వద్దకు చేరుకోగానే కరీంనగర్ వైపు నుంచి అతివేగంగా వస్తున్న ఓ కారు అతివేగంగా వచ్చి బస్సు ముందు భాగాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పాక్షికంగా ధ్వంసమైంది. ఆర్టీసీ డ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ మృతి

కాల్వశ్రీరాంపూర్, జనవరి 5: పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ ఒకరు మృతిచెందిన సంఘటన మండలంలోని మొట్లపల్లిలో చోటు చేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు చెప్పిన వివరాల ప్రకారం.. సంఘాని రాజయ్య(52) కొన్ని రోజులుగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. ఎన్ని ఆసుపత్రులు తిరిగినా నొప్పి తగ్గకపోవడంతో గురువారం తన ఇంట్లో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు కరీంనగర్‌కు తరలించగా ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

డిగ్రీ పరీక్షల్లో ఇద్దరు డీబార్

గణేశ్‌నగర్, జనవరి 5: శాతవాహన విశ్వవిద్యాలయ పరిధిలో జరుగుతున్న డిగ్రీ 1, 3వ సెమిస్టర్ పరీక్షల్లో ఇద్దరు విద్యార్థులు మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడగా వారిని డీబార్ చేసినట్లు శాతవాహన విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎస్ వి శ్రీరంగ ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల పెద్దపల్లిలో ఒకరు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్‌లో ఒకరు డీబార్ అయినట్లు తెలిపారు.

డీఈఎల్ఈడీ పరీక్షల్లో ఒకరు..

తిమ్మాపూర్, జనవరి 5: మండలంలోని ఎల్ఎండీ కాలనీలో గల (ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ)డైట్‌లో నిర్వహిస్తున్న డీఈఎల్ఈడీ పరీక్షల్లో ఒకరు డీబార్ అయినట్లు పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ డైట్ ప్రిన్సిపాల్ శ్రీరాం మొండయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 4 నుండి డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డీఈఎల్ఈడీ) మొదటి సంవత్సర పరీక్షలు ప్రారంభమయ్యాయి. డైట్‌లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. కాగా రెండో రోజు శుక్రవారం సమాజం, విద్య, పాఠ్యప్రణాళిక పరీక్షలో ఒకరు కాపీకి పాల్పడుతుండడంతో డీబార్ చేశారు.

జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఇద్దరి ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 5: హరియాణ రాష్ట్రంలో ఈ నెల 8వ తేదీ వరకు నిర్వహించే జాతీయస్థాయి ఎస్‌జీఎఫ్ హ్యాండ్‌బాల్ పోటీలకు ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరు ఎంపికయ్యారు. రామడుగుకు చెందిన సమంతుల మధు రోహిత్, నీలం సాయి కార్తీక్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్-19 ఎస్‌జీఎఫ్ హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభచాటినజాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని కరీంనగర్ జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి పి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వీరిని ఉమ్మడి జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్‌రావు, బసరవేని లక్ష్మణ్, జాయింట్ సెక్రటరీ నమిలకొండ ప్రభాకర్ అభినందించారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

హుజూరాబాద్‌రూరల్, జనవరి 4: మండలంలోని రాంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న భరత్ అనే విద్యార్థి ఎస్‌జీఎఫ్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఇన్‌చార్జీ హెచ్‌ఎం సురేందర్, వ్యాయామ ఉపాధ్యాయుడు వేముల రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి జిల్లాలో నిర్వహించే జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో విద్యార్థి పాల్గొనన్నుట్లు తెలిపారు.

బురదలో జారిపడి ఒకరి మృతి



కుమారస్వామి(ఫైల్)

హుజూరాబాద్‌రూరల్, జనవరి 4: మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి శుక్రవారం వ్యవసాయ క్షేత్రంలోని బురదలో కాలుజారిపడి మృతి చెందాడు. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పిట్టల కుమారస్వామి(40) అనే వ్యక్తి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మూ డేళ్ల క్రితమే భార్య చనిపోయింది. వీరికి కుమారుడు(10) ఉన్నాడు. భార్య చనిపోయిందన్న దిగులుతో పిట్టల కుమారస్వామి మద్యానికి బానిసయ్యాడు. ఈ నెల 4న ఇంటి నుంచి బయటికి వెళ్లాడు. కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం గాలించారు. శుక్రవారం పిట్టల భాగ్యమ్మ అనే మహిళ పొలం పనులు చేసేం దుకు వెళ్లగా బురదలో పడి ఉన్న కుమారస్వామిని చూసి స్థానికులకు తెలియ జేసింది. స్థానికులు వెంటనే హుజూరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీ క్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.











జాతీయ యువజనోత్సవాలకు 'అక్షయ' విద్యార్థిని


అభినందిస్తున్న రవీందర్‌రెడ్డి

కరీంనగర్ రూరల్, జనవరి 5: జాతీయ స్థాయి యువజనోత్సవాలకు అక్షయ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థి సీహెచ్ ఉషశ్రీ ఎంపికయ్యారు. కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని కళాశాల ఛైర్మన్ రవీందర్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 12న స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జాతీయస్థాయి యువజన ఉత్సవాలకు తమ కళాశాల విద్యార్థిని ఎంపిక కావడం హర్షించదగిన విషయమన్నారు. మహారాష్ట్రలోని నాసిక్‌లో 12వ తేదీనుంచి 16వ తేదీవరకు యువజన ఉత్సవాలు నిర్వహించనున్నారు. శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని ప్రైవేట్ కళాశాలలకు చెందిన విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ విభాగంలో పోటీలు నిర్వహించగా ఉషశ్రీ ఎంపికయ్యారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శైలజ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బీఅనిల్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ నిధులతో పాఠశాలల ఆధునికీకరణ

- మేయర్ యాదగిరి సునీల్‌రావు

కరీంనగర్ టౌన్, జనవరి 5: గత ప్రభుత్వ హయాంలో నగరంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను నగరపాలక సంస్థ నిధులతో ఆధునికీకరించామని మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. శుక్రవారం ఆయన 33వ డివిజన్ భగత్‌నగర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీచేశారు. ఈసందర్భంగా విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. చదువుతోపాటు క్రీడలు, ఇతర అన్ని అంశాల్లో అవగాహన పెంచుకోవాలని సూచించారు.

● అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ గడువు శనివారం ముగియనుందని, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకునేందుకు అర్హులైన వారంతా దరఖాస్తు చేసుకోవాలని మేయర్ యాదగిరి సునీల్‌రావు పిలుపునిచ్చారు. శుక్రవారం భగత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని సందర్శించి అధికారులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు.

'వాణీనికేతన్'లో బీఈడీ కొత్త సిలబస్‌పై అవగాహన

గణేశ్‌నగర్, జనవరి 5: బీఈడీ కొత్త సిలబస్‌పై ఓరియంటేషన్ కార్యక్రమాన్ని వాణీనికేతన్ బీఈడీ కళాశాలలో శుక్రవారం శాతవాహన యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాతవాహన యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ ఎన్‌వి శ్రీరంగప్రసాద్ హాజరై మాట్లాడుతూ ప్రస్తుత విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సిలబస్ మార్పు జరిగిందన్నారు. దీంతో విద్యార్థుల్లో నూతన నైపుణ్యాలతో పాటు సృజనాత్మకత పెంపొందించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ టి మృణాళిని ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్ శాతవాహన యూనివర్సిటీ, డాక్టర్ పి శంకర్ ఛైర్‌పర్సన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్, ఎడ్యుకేషన్ విభాగం శాతవాహన యూనివర్సిటీ డాక్టర్ ప్రసన్నకుమార్, కళాశాల సెక్రెటరీ కరస్పాండెంట్, శాతవాహన యూనివర్సిటీ ఈసీ మెంబర్ ఐ దీపిక, వాణినికేతన్ బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం ప్రశాంతరావు, వివిధ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ పట్టణ ప్రధాన కార్యదర్శిగా సుమంత్‌రావు

కరీంనగర్ టౌన్, జనవరి 5: టీఎన్జీవోస్ సంఘం కరీంనగర్ పట్టణ ప్రధాన కార్యదర్శిగా డీపీవోలో విధులు నిర్వహిస్తున్న వెలిచాల సుమంత్‌రావును నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంగెం లక్ష్మణ్‌రావు తెలిపారు. అలాగే డీఎంహెచ్‌వోలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ అప్జలొద్దీన్‌ను జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించారు. నూతనంగా నియమితులైన సుమంత్‌రావు, అప్జలొద్దీన్‌ను స్థానిక సంఘ భవనంలో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు అభినందించారు. సంఘ పటిష్టతకు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని వారు సూచించారు.

విద్యారంగంలో మాదిగలకు సముచిత స్థానం కల్పించాలి

సుభాష్‌నగర్, జనవరి 5: విద్యారంగానికి సంబంధించిన పదవులు, నియామకాల్లో మాదిగలకు సముచిత స్థానం కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామిక పాలన, సామాజిక న్యాయం అమలు చేస్తామనే హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ దానికి కట్టుబడి ఉండాలన్నారు. అందులోభాగంగా విద్యారంగానికి సంబంధించిన ఉన్నత విద్యామండలి, వైస్ చాన్స్‌లర్లు, యూనివర్సిటీ రిజిస్ట్రార్లు, టీఎస్‌పీఎస్సీ, యూనివర్సిటీ పాలకమండళ్లు, ప్రవేశ పరీక్షల సెట్లకు సంబంధించిన కన్వీనర్లు, మొదలగు వాటి పదవుల నియామకాలలో మాదిగలకు తగు ప్రాధాన్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్, ఇంజం వెంకటస్వామి, రేణికుంట్ల సాగర్, దండు అంజయ్య, చెంచాల నవీన్, కనకం అంజిబాబు, తడగొండ శంకర్ పాల్గొన్నారు.

జిల్లాలో సీడ్ కార్పొరేషన్‌ను పునరుద్ధరించాలి

హుజూరాబాద్, జనవరి 5: జిల్లాలో ఉన్న తెలంగాణ సీడ్ కార్పొరేషన్‌ను పునరుద్ధరించాలని రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు శుక్రవారం వినతి పత్రం సమర్పించినట్లు జిల్లా విత్తన ఉత్పత్తిదారుల అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఐరెడ్డి భాస్కర్‌రెడ్డి తెలిపారు. జిల్లాలో ఉన్న తెలంగాణ సీడ్ కార్పొరేషన్‌ను గత ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అప్పగించారని చెప్పారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని సీడ్ ప్లాంట్‌ను మరోచోట ఏర్పాటు చేయాలన్నారు. ఆయన వెంట సీడ్ వ్యాపారులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

శంకరపట్నం, జనవరి 5: మండలంలోని మొలంగూర్‌లో గాజుల పద్మ కుటుంబాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి స్థానిక బీజేపీ నేతలతో కలిసి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవును అమానుషంగా వధించడాన్ని బీజేపీ జిల్లా పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ విషయంలో సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్‌రెడ్డి, నాయకులు అలివేలు సమ్మిరెడ్డి, జెల్ల సుధాకర్, దండు కొంరయ్య, తూర్పాటి రాజు, దాసరపు నరేందర్, తుమ్మ రాజు, మల్లేష్, అశోక్, కుమార్, తిరుపతిరెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన

హుజూరాబాద్, జనవరి 5: కూచిపూడి నృత్య పోటీల్లో పాల్గొని వర్డల్ రికార్డు ఆఫ్ గిన్నిస్ బుక్‌లో స్థానం పొందిన విద్యార్థినిని శుక్రవారం పలువురు అభినందిచారు. హుజూరాబాద్ పట్టణ శివారులోని ఏకశిల సీబీఎస్ఈ పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న కె లాస్య కూచిపూడి నృత్య పోటీల్లో పాల్గొని వర్డల్ రికార్డు ఆఫ్ గిన్నిస్ బుక్‌లో స్థానం సంపాదించిందని పాఠశాల ఛైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి, ప్రిన్సిపాల్ సీహెచ్ దినేష్‌రెడ్డిలు తెలిపారు. ఈ నెల 4న హైద్రాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో కూచిపూడి నృత్య పోటీల్లో 7వేల మంది చిన్నారులు పాల్గొనగా లాస్య ప్రతిభ కనబర్చిందని తెలిపారు.

'ప్రజల సమస్యలపై పట్టింపులేదు'


మాట్లాడుతున్న బీజేపీ పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్

జమ్మికుంట, జనవరి 5: కౌన్సిలర్లకు ప్రజల సమస్యలపై పట్టింపు లేదని బీజేపీ పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అవిశ్వాసం పేరిటా రెండు గ్రూపులుగా ఏర్పడి హైదరాబాద్ శివారుల్లోని క్యాంపుల్లో ఉండడం బాధాకరం అన్నారు. ఒకరిపై మరొరకు ఆధిపత్యం చూపించుకునేందుకు హైదరాబాద్‌లో దాడులు చేసుకోని జమ్మికుంట పరువు తీస్తున్నారని మండిపడ్డారు. ఓ వైపు ప్రజా పాలన కార్యక్రమం సాగుతుందని, ప్రజలకు దరఖాస్తులు చేసుకోవడంపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన కౌన్సిలర్లు అందుబాటులో లేకపోవడం సిగ్గు చేటు అన్నారు. భూదందాలు, అక్రమాలు, బెదిరింపులకు పాల్పడుతున్న కౌన్సిలర్లకు రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. సమావేశంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ శీలం శ్రీనివాస్, ఆకుల రాజేందర్, పల్లపు రవి, కోరె రవీందర్, మోతె స్వామి, ఇటుకల స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలకు సహకారం అందిస్తాం

- కలెక్టర్ పమేలా సత్పతి


వైద్య కళాశాలను పరిశీలిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ రూరల్, జనవరి 5: కొత్తపల్లిలోని జిల్లా వైద్య కళాశాల, ఆసుపత్రికి అవసరమైన సహకారాన్ని ప్రాధాన్యం ప్రాతిపదికన అందిస్తామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం కొత్తపల్లిలోని మెడికల్ కళాశాలలో అన్నివిభాగాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన వైద్య కళాశాలలో మౌలిక వసతులతో పాటు, ప్రాధాన్య క్రమంలో కళాశాలకు అవసరమైన అన్నింటిని అందజేస్తామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ లక్ష్మీనారాయణ కళాశాల భవనం, పరికరాలు, మౌలికసదుపాయాలు, అధ్యాపకుల వివరాలను వివరించారు. ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. కలెక్టర్‌ను కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ శంతన్, డీఎంహెచ్‌వో డాక్టర్ లలితాదేవి, ఆర్ఎంవో డాక్టర్ నవీన్, సూపరిండెంట్ డాక్టర్ ఉదయ్ ఆదిత్య, అధ్యాపకులు, అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'ప్రజాపాలన' సభల పరిశీలన

కరీంనగర్‌రూరల్: అభయహస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదుచేయాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. శుక్రవారం కొత్తపల్లి పట్టణంలోని ప్రజాపాలన గ్రామసభను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభయహస్తం కింద ప్రజలనుంచి స్వీకరించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదుచేయాలని సూచించారు. మున్సిపల్ ఛైర్మన్ రుద్ర రాజు, కమిషనర్ వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి: పట్టణంలో ప్రజాపాలన సదస్సును కలెక్టర్ పమేలా సత్పతి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా దరఖాస్తులను ఆమె పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ గుర్రం నీరజ, కమిషనర్ శాంతికుమార్ పాల్గొన్నారు.

కరాటే బెల్టుల ప్రదానం

కరీంనగర్ రూరల్, జనవరి 5: అల్ఫోర్స్ విద్యాసంస్థల విద్యార్థులకు కరాటే బెల్టులు, ప్రశంసాపత్రాలను విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ వి నరేందర్‌రెడ్డి శుక్రవారం ప్రదానం చేశారు. కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. పాఠశాలలో నిర్వహించిన రెండోదశ పోటీల్లో అద్భుత ప్రతిభకనబరిచిన విద్యార్థులకు వివిధ స్థాయిల బెల్టులను ప్రదానం చేశామన్నారు. 30 మందికి ఎల్లోబెల్టులు, 25 మందికి ఆరెంజ్ బెల్ట్స్, 15 మందికి గ్రీన్‌బెల్టులు, ఐదుగురికి మెరున్‌బెల్టులు గెల్చుకున్నారన్నారు. కార్యక్రమంలో కరాటే చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ వసంత్‌కుమార్, వివిధ బ్రాంచీల ప్రిన్సిపాల్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు పురస్కారాలు

కరీంనగర్ టౌన్, జనవరి 5: ఇటీవల నిర్వహించిన సెమ్స్ ఒలింపియాడ్-23లో స్థానిక మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి ర్యాంకులు, నగదు పురస్కారాలను అందుకున్నారు. శుక్రవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సెమ్స్ ఒలింపియాడ్ నిర్వాహకులు అరకుల రాంచంద్రారెడ్డి, ఎస్ఎన్‌రెడ్డి జాతీయ స్థాయిలో ఒకటి, మూడో ర్యాంకు సాధించిన హర్షవర్ధన్, సహస్రకు 10వేల రూపాయల చొప్పున నగదు పురస్కారాలను అందజేశారు.

అలాగే పలువురు విద్యార్థులు జాతీయ, రాష్ట్ర స్థాయి పారితోషకాలను అందుకున్నారు. కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి, డైరెక్టర్ సునితరెడ్డి, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాసవి ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు


బహుమతులు అందజేస్తున్న నాగదుర్గ

కరీంనగర్ కల్చరల్, జనవరి 5: నగరంలోని అశోక్‌నగర్ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం వాసవి ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఆలయ ఛైర్మన్ చిట్టుమల్ల శ్రీనివాస్ నేతృత్వంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలు, యువతులు వివిధ అంశాలను ఇతివృత్తాలుగా చేసుకొని సృజనాత్మకత, కళాత్మకతతో వేసిన ముగ్గులు అలరించాయి. ముఖ్యఅతిథిగా యూట్యూబ్ స్టార్ నాగదుర్గ, న్యాయనిర్ణేతలుగా డాక్టర్ మౌనిక, సూర గీత హాజరై ముగ్గులను తిలకించి పోటీల్లో పాల్గొన్న వారిని అభినందించారు. అనంతరం ముఖ్య అతిథి చేతుల మీదుగా మొదటి బహుమతి వన్నారం గ్రామానికి చెందిన కె వరలక్ష్మికి ఆరు గ్రాముల బంగారం, రెండో బహుమతిని గౌరిశెట్టి రజితకు మూడు గ్రాముల బంగారం, మూడో బహుమతిని రుద్రసేని పద్మకు రెండు గ్రాముల బంగారం అందజేశారు. పది మందికి వెండి కన్సోలేషన్ బహుమతులను, పాల్గొన్న వారికి పార్టిసిపేషన్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి కాచం రాజేశ్వర్, కోశాధికారి బొల్లం లింగమూర్తి, సంకష్టి కన్వీనర్ రాచమల్ల భద్రయ్య, డైరెక్టర్లు పాల్గొన్నారు.

నూతన విద్యావిధానాన్ని రద్దుచేయాలి

భగత్‌నగర్, జనవరి 5: నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి అన్నారు. శుక్రవారం నగరంలోని బద్దంఎల్లారెడ్డి భవన్‌లో చలో పార్లమెంట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన జాతీయ విద్యావిధానం రద్దు కోసం ఏఐఎస్ఎఫ్, వామపక్ష విద్యార్థి సంఘాలు, 16 విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జనవరి 12న చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి మామిడిపల్లి హేమంత్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సునావత్ శ్రీనివాస్ నాయక్, నాయకులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసులకు శిక్షణ


శిక్షణ పొందుతున్న ట్రాఫిక్ పోలీసులు

కరీంనగర్ క్రైం, జనవరి 5: కరీంనగర్ కమిష నరేట్‌లో ట్రాఫిక్ పోలీసులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం ప్రారంభం అయిం ది. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు, ట్రాఫిక్ సమస్యల నివారణకు కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులను హైదరాబాద్ ఎల్‌బీ నగర్‌లోని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో శుక్రవారం కమిషనరేట్ కేంద్రంలోని జాన్ విల్సన్ మెమోరియల్ హాల్, పరేడ్ గ్రౌండ్‌లో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సీపీ అభిషేక్ మొహంతి తెలిపారు. ఈ శిక్షణలో ముఖ్యంగా ట్రాఫిక్ సిబ్బంది ప్రాథమిక విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించామన్నారు. సిబ్బంది అందరికి మోటారు వాహన చట్టం, సీఎంవీఆర్(సెంట్రల్ మోటార్ వెహికిల్ రెగ్యులేషన్), ఎంవీడీఆర్(మోటార్ వెహికిల్ డ్రైవింగ్ రూల్స్), ట్రాఫిక్‌కు సంబంధించిన ఐపీసీ చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించామన్నారు. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘన ఆధారంగా, వారిపై చట్టాన్ని అమలు చేసే పద్ధతులను తెలిపామన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ(శాంతి భద్రతలు) లక్ష్మీనారాయణ, ఏసీపీలు వేణుగోపాల్, ప్రతాప్, ఇన్‌స్పెక్టర్ రమేష్, ఎల్‌బీనగర్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్ట్యూట్ నుంచి వచ్చిన ఇన్‌స్పెక్టర్ ఆర్ జోసెఫ్, అమరవర్ధన రెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ అల్లూరయ్య, ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్లు రమేష్, నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

'ప్రజాపాలన' డేటా ఎంట్రీ ప్రారంభం

కరీంనగర్ రూరల్, జనవరి 5: ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా స్వీకరించిన దరఖాస్తుల డేటా ఎంట్రీ కార్యక్రమాన్ని కొత్తపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ప్రారంభించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో ఆపరేటర్లతో దరఖాస్తులను నమోదు కార్యక్రామనికి శ్రీకారం చుట్టారు. ప్రజాపాలనకార్యక్రమంలో భాగంగా స్వీకరించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేస్తున్నారు. కొత్తపల్లి మండలంలోని వివిధ గ్రామపంచాయతీల్లో ప్రజాపాలన గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించారు. శుక్రవారం వరకు కొత్తపల్లి మండలంలోని ఆసిఫ్‌నగర్, ఎలగందల్, కమాన్‌పూర్, ఖాజిపూర్, నాగులమల్యాల, బద్దిపల్లి, చింతకుంట, మల్కాపూర్ గ్రామసభల్లో దరఖాస్తులను స్వీకరించారు. ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తులు 10,408 రాగా వాటిని క్రోడీకరించి ఆన్‌లైన్‌లో నమోదుచేసే ప్రక్రియను చేపడుతున్నారు. శుక్రవారం నాలుగు లాగిన్‌లతో డేటా ఎంట్రీ కార్యక్రమాన్ని ప్రారంభించామని, మొత్తం 12 లాగిన్‌లతో దరఖాస్తుల నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేస్తామని ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రద్దు

● క్యాంపులోనే ఉన్న సభ్యులు
● బల నిరూపణకు మరికొంత సమయం


మున్సిపల్ కార్యాలయం వద్ద పహారా కాస్తున్న పోలీసులు

జమ్మికుంట రూరల్, జనవరి 5: జమ్మి కుంట మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించాల్సిన కౌన్సిల్ సమావేశం సభ్యులు హాజరు కాకపోవడంతో రద్దయింది. వారం రోజులుగా క్యాంపు రాజకీయాలు కొనసాగు తున్నాయి. కాగా శుక్రవారం పలు తీర్మానా లతో పాటు ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఎక్స్ అఫిషియో ఓటు నమోదు, తదితర అంశా లతో ఏజెండా రూపొందించారు. ఛైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు మద్దతుదారులు, పొన గంటి మల్లయ్య హైదరాబాద్ శివార్లలో వేర్వేరు క్యాంపుల్లో కొనసాగుతున్నారు. మున్సి పల్ కౌన్సిల్ సమావేశానికి ఇరు వర్గీయులు హాజరవుతారమో అని భావించిన పోలీస్‌లు శాంతి భద్రతల దృష్ట్యా కరీంనగర్ నుంచి ప్రత్యేక సిబ్బందిని రప్పించారు. సుమారు వంద మంది పైగా పోలీస్‌లు మున్సిపల్ కార్యాలయం వద్ద పహారా కాశారు. కాగా సభ్యులు సమావేశానికి హాజరు కావడానికి ఛైర్మన్ రాజేశ్వర్ రావు తన అనుచరులతో కలిసి హైదరాబాద్ నుంచి జమ్మికుంటకు వస్తున్న క్రమంలో కలెక్టర్ కౌశిక్‌రెడ్డికి ఎక్స్ అఫిషియో ఓటు కల్పించినట్లు సమాచారం తెలుసుకొని మార్గం మధ్య నుంచి తిరిగి క్యాంపునకు వెళ్లారు. విషయం తెలుసుకున్న పోలీస్‌లు అక్కడి నుంచి వెళ్లిపోయారు. అవి శ్వాస తీర్మానానికి మరికొంత గడువు పడు తుందని తెలిసి ఇంకెన్ని రోజులు క్యాంపుల్లో కొనసాగాలోనని కౌన్సిలర్లు ఆందో ళన చెందుతున్నట్లు సమాచారం.

ఎక్స్ అఫీషియో మెంబర్‌గా కౌశిక్‌రెడ్డి

సుభాష్‌నగర్,: హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శుక్రవారం ఎక్స్ అఫిషియో మెంబర్‌గా సభ్యత్వం కాపీని కలెక్టర్ చేతులమీదుగా శుక్రవారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీపై మరోసారి జెండా ఎగురవేస్తామన్నారు. 25న నిర్వహించే అవి శ్వాస తీర్మానానికి సభ్యులు హాజరు కావాలని అధికారులు నోటీసులు జారీ చేశారు.

అభివృద్ధిపై దృష్టి సారించాలి

మానకొండూర్, జనవరి 5: మానకొండూర్ ఎమ్మెల్యేగా గెలిచిన కవ్వంపల్లి సత్యనారాయణ అభివృద్ధిపై దృష్టి సారించి ప్రజల మన్ననలను పొందాలని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హితువు పలికారు. మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మానకొండూర్ నియోజకవర్గ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. కొత్త సంవత్సరం వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే వ్యవహరించిన తీరు సరికాదన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో జడ్పీటీసీ తాల్లపల్లి శేఖర్‌గౌడ్, రామంచ గోపాల్‌రెడ్డి, కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, శాతరాజు యాదగిరి, గోపు ఈశ్వర్‌రెడ్డి, ఆర్ వెంకట్‌స్వామి పాల్గొన్నారు.

అంబేద్కర్ సంఘం గ్రామ కార్యవర్గం

గంగాధర, జనవరి 5: గంగాధర మండలం కాసారం గ్రామ అంబేద్కర్ సంఘం కార్యవర్గాన్ని శుక్రవారం మండలాధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ అధ్యక్షతన ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా న్యాతరి దిలీప్, ఉపాధ్యక్షుడిగా న్యాతరి ప్రశాంత్, కోశాధికారిగా న్యాతరి రాజశేఖర్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ న్యాతరి శివశంకర్, అంబేద్కర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

మానకొండూర్, జనవరి 5: మండలంలోని పచ్చునూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడు పి దామోదర్‌రెడ్డి సమకూర్చిన స్టడీ మెటీరియల్‌ను పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మధుకర్, ఉపాధ్యాయులు కాత్యాయని, విజయకుమారి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం

తిమ్మాపూర్, జనవరి 5: కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను తప్పక అమలు చేస్తామని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం రేణికుంట గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీలకు ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, వైస్ ఎంపీపీ వీరారెడ్డి పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

మానకొండూర్, జనవరి 5: మండలంలోని శంషాబాద్, శ్రీనివాస్‌నగర్, పోచంపల్లి, రంగపేట గ్రామాల్లో శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమాలలో 1,461 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ రాజు, ఎంపీడీవో రాజేశ్వర్‌రావు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

రామడుగు: మండలంలో మూడు గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభల్లో 1,760 దరఖాస్తులు స్వీకరించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ భాస్కర్, ఎంపీడీవో భాస్కర్ రావు, సర్పంచులు, ఎంపీవో రాజశేఖర్ రెడ్డి, ఏపీవో ప్రభాకర్, ఏపీఎం సచిన్, తదితరులు పాల్గొన్నారు.

సైదాపూర్: మండల వ్యాప్తంగా 13,091 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. ఆయా కార్యక్రమంలో తహసీల్దార్ మంజుల, ఎంపీడీవో పద్మావతి, ఎంపీవో సురేందర్, ఏపీఎం కుమారస్వామి, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర, జనవరి 5: ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. శుక్రవారం గంగాధర మండలం సర్వారెడ్డిపల్లి, ఒద్యారం గ్రామాల్లో ప్రజా పాలన సద స్సులు నిర్వహించారు. సర్వారెడ్డిపల్లిలో సదస్సుకు హాజరైన ఎమ్మెల్యే సత్యం ప్రజలనుంచి దరఖాస్తులు స్వీకరించారు. అర్హులు అందరూ దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పుల్కం అనురాధనర్సయ్య, సర్పంచ్ మంజుల రమేశ్, ఎంపీటీసీ దుబ్బాసి శంక రమ్మ, బుచ్చయ్య, తహసీల్దార్ రమేశ్‌బాబు, ఎంపీడీవో రాజీవ్ మల్హోత్రా పాల్గొన్నారు.

వ్యవస్థ పరివర్తనకు పాటుపడాలి

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 5: దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే వ్యవస్థ పరివర్తన ఎంతో అవసరమని, దాని కోసం ప్రతీ ఒక్కరు పాటుపడాలని భారత్ స్వాభిమాన్ జిల్లా ముఖ్య సంరక్షకులు బీవీ రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన భారత్ స్వాభిమాన్ మూడో దశాబ్ది ఉత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజాభివృద్ధికి తల్లిదండ్రులు, వివిధ సంస్థలు, మేధావులు అన్ని కోణాల్లో విశ్లేషించడం ఎంతో అవసరమని అన్నారు. యువ భారత్ రాష్ట్ర అధ్యక్షుడు ముత్యాల రమేశ్ మాట్లాడుతూ చిన్నతనంలోనే మంచి సంస్కారాలు, ఆలోచనలకు అంకురార్పణ జరగాలన్నారు. పతాంజలి యోగా సమితి అధ్యక్షుడు బి లక్ష్మీనారాయణ, యువ భారత్ జిల్లా అధ్యక్షుడు కొండా లక్ష్మణ్‌బాబు, భారత్ స్వాభిమాన్ కార్యదర్శి మెతుకు సత్యం పాల్గొన్నారు.

దరఖాస్తుల వెల్లువ

వీణవంక జనవరి 5: మండలంలోని రెడ్డిపల్లి, పోతిరెడ్డిపల్లి, రామకృష్ణాపూర్, శ్రీరాములపేట గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమంలో శుక్రవారం ప్రజలు పెద్ద సం ఖ్యలో దరఖాస్తులను అందజేశారు. నాలుగు గ్రామాల్లో 2,010 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్ర మంలో సర్పంచ్ సంజాల అనుష సతీష్, తహసీల్దార్ తిరుమల్‌రావు, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీ చించివేత

వీణవంక జనవరి 5: మండలంలోని మామిడాలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరు గ్యారంటీ పథకాలతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింతల శ్యాంసుందర్‌రెడ్డి మాట్లాడుతూ రెండు రోజుల క్రితం ఫ్లెక్సీ మర్రిచెట్టు వీధిలో ఏర్పాటు చేశామని చెప్పారు. గుర్తు తెలియని వ్యక్తులు చించి వేశారని, దీనిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు.

గీత కార్మికుడికి పరామర్శ

జమ్మికుంట రూరల్, జనవరి 5: తాటిచెట్టు పై నుంచి పడి గాయపడిన విలాసాగర్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు ముంజాల తిరుపతిగౌడ్‌ను శుక్రవారం సర్వాయి పాపన్న మోకుదెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు జక్కె వీరస్వామిగౌడ్, ఉపాధ్యక్షులు గండి రంజిత్‌కుమార్, సిరిసేటి ఓదెలు పరామర్శించారు. ప్రభుత్వపరంగా ఎక్స్‌గ్రేషియా త్వరగా అందేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.

ఎయిడ్స్‌పై అవగాహన

జమ్మికుంట, జనవరి 5: ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఉమ్మడి జిల్లా డీపీఎం సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో నటరాజ్ కల్చరల్ మీడియా కళాజాతా బృందం శుక్రవారం అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోరారు.

గోపాల్‌రావుపేటను మండలం చేయాలి

రామడుగు, జనవరి 5: గోపాల్‌రావుపేటను మండలం చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు ఆధ్వర్యంలో యువకులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కొలిపాక కమలాకర్, ఆరె వినోద్, కొలిపాక నాగరాజు, కొల్లూరి అనిల్ పాల్గొన్నారు.

'రోడ్లు తవ్వుతున్నా పట్టింపు లేదు'

హుజూరాబాద్, జనవరి 5: హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఇష్టానుసారంగా రోడ్లు తవ్వుతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని సామాజిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

● సంక్షిప్త సమాచారం..

● సుభాష్‌నగర్: తెలంగాణ దివ్యాంగుల పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 క్యాలెండర్‌ను కలెక్టర్ పమేలా సత్పతి ఆవిష్కరించారు.

● కరీంనగర్ టౌన్: ఆర్యవైశ్య మహాసభ రాష్ట్రశాఖ రూపొందించిన 2024 సంవత్సరపు క్యాలెండర్‌ను కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నగునూరి రాజేందర్ ఆవిష్కరించారు.

● సుభాష్‌నగర్: ఉమ్మడి కరీంనగర్ ఆయుష్ ఫార్మసిస్ట్ అసోసియేషన్(ఆయుష్పా) ఆధ్వర్యంలో రూపొందించిన 2024 క్యాలెండర్‌ను రాంనగర్‌లోని ఆయుష్ ఆసుపత్రిలో ఆయుష్ శాఖ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ రవినాయక్ ఆవిష్కరించారు.

● కరీంనగర్ అర్బన్: మాజీ మంత్రి, ఎమ్మెల్సీ టి జీవన్‌రెడ్డి జన్మదిన వేడుకలను నగర కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించగా, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ తాజొద్దీన్ కేక్ కట్ చేశారు.

● కరీంనగర్ టౌన్: సదా మీసేవలో స్వచ్ఛంద సంస్థ కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు బెజుగం మధు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా చింత క్రాంతి కుమార్, ప్రధాన కార్యదర్శిగా చిందం వెంకటేశ్, కార్యదర్శిగా రావుల అనిల్ కుమార్, కోశాధికారిగా రంగ సంతోష్, కార్యవర్గ సభ్యులుగా శీలం నవీన్, దైడ తిరుపతి నియామకం అయ్యారు.

● కరీంనగర్ అర్బన్: కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా శంకరపట్నం మండలానికి చెందిన గట్టు తిరుపతిగౌడ్‌ను నియమించి డీసీసీ అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియామక పత్రం అందజేశారు.

● కరీంనగర్ క్రైం: కరీంనగర్ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు సైబర్ నేరాలు-జాగ్రత్తలుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబర్ క్రైం సీఐ సునీల్, సిబ్బంది పాల్గొన్నారు.

● సుభాష్‌నగర్: తెలంగాణలోని ముదిరాజ్ మత్స్య కార్మికుల సమగ్రాభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి, జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ అన్నారు. శుక్రవారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధిక జనాభా ఉన్న ముదిరాజ్‌లకు గత ప్రభుత్వ హయాంలో ఒరిగిందేమిలేదన్నారు.

● భగత్‌నగర్: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కరీంనగర్-1, 2 డిపోల్లోని ఉద్యోగులకు శుక్రవారం వన భోజనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన ఉద్యోగులకు డిప్యూటి రీజినల్ మేనేజర్ (మెకానికల్) సత్యనారాయణ బహుమతులు అందజేశారు.

● కరీంనగర్ కల్చరల్: ఆంధ్రసారస్వత పరిషత్తు, చైతన్య విద్యాసంస్థలు ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో శుక్రవారం కరీంనగర్ కవులు వైరాగ్యం ప్రభాకర్, నూజెట్టి రవీంద్రనాథ్, సయ్యద్ సమీనాపర్వీన్‌ను సన్మానించా రు.

- అయోధ్య రామజన్మభూమి అక్షింతలను 10వ డివిజన్‌లో కార్పొరేటర్ కాసర్ల ఆనంద్-లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ఇంటింటికి పంచారు.

నగరంలోని గణేశ్‌నగర్ వినాయక టవర్స్, శక్తి టవర్స్‌లో బీజేపి మహిళా మోర్చా మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నాయకురాలు డాక్టర్ పి సుజాతారెడ్డి ఆధ్వర్యంలో అక్షింతలను వితరణ చేశారు.

● రామడుగు: గోపాల్‌రావుపేటలో విశ్వహిందూ పరిషత్ గ్రామ అధ్యక్షుడు ఎడవల్లి మహిపాల్‌రెడ్డి శ్రీరామ పూజిత అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ నాయకులు పాల్గొన్నారు.